# Eenadu

## డీఎస్సీ దరఖాస్తు గడువు పొడిగింపు

**ఈనాడు, అమరావతి:** డీఎస్సీ దరఖాస్తు గడువును రెండురోజులు పొడిగించినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి తెలిపారు. రుసుము చెల్లింపునకు 17, దరఖాస్తుల సమర్పణకు 18 వరకు అవకాశం కల్పించారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గడువు 16తో ముగియనుంది. రుసుము చెల్లించిన అభ్యర్థుల సంఖ్య మంగళవారం రాత్రికి 4,46,196కు చేరింది. వ్యాయామ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) అంశం న్యాయస్థానంలో ఉన్నందున ఈ పోస్టులకు వ్యాయామ ఉపాధ్యాయ అభ్యర్థులందరి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.